వందేమాతరం గేయం విశిష్టతను
భవిష్యత్‌ తరాలకు తెలియజేయాలి



వందేమాతరం గేయాన్ని ఆలపిస్తున్న ఎంపీ డాక్టర్‌ కె. లక్ష్మణ్‌, కార్పొరేటర్‌ రచనశ్రీ తదితరులు



సమావేశంలో మాట్లాడుతున్న జి.ఆనంద్‌గౌడ్‌

కవాడిగూడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): వందేమాతరం గేయం విశిష్టతను భవిష్యత్‌ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు డాక్టర్‌ కె. లక్ష్మణ్‌ అన్నారు. గేయం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా మంగళవారం కవాడిగూడ డివిజన్‌ తాళ్లబస్తీలో చిత్రాల నర్సింహులు ప్రభుత్వ పాఠశాలలో వందేమాతరం ఉత్సవ కమిటీ కన్వీనర్‌ ఎంసీ మహేందర్‌బాబు ఆధ్వర్యంలో ఎంపీ లక్ష్మణ్‌, కార్పొరేటర్‌ జి. రచనశ్రీ పాల్గొని జాతీయ జెండాలు చేతబూని వందేమాతరం గేయాన్ని ఆలపించారు. లక్ష్మణ్‌ మాట్లాడుతూ విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాలల ప్రిన్సిపాల్స్‌ మీనాకుమారి, పావన మాట్లాడుతూ పాఠశాలకు వాచ్‌మన్‌ లేరని, విద్యార్థులు భోజనం చేసేందుకు డైనింగ్‌ హాల్‌ ఏర్పాటు చేయాలని ఎంపీ లక్ష్మణ్‌, కార్పొరేటర్‌ రచనశ్రీని కోరారు. ప్రతిపాదన పంపిస్తే డైనింగ్‌ హాల్‌ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ ముషీరాబాద్‌ నియోజకవర్గం కన్వీనర్‌ ఎం. రమేష్‌రాం, ఓబీసీ మోర్చా నగర అధ్యక్షుడు సలంద్రి శ్రీనివాస్‌యాదవ్‌, బీజేపీ కవాడిగూడ డివిజన్‌ అధ్యక్ష, కార్యదర్శులు సలంద్రి దిలీప్‌ యాదవ్‌, కేశవరావు, నాయకులు జి. వెంకటేష్‌, పరిమళ్‌ కుమార్‌, పూసరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో జాతీయభావం పెంపొందించాలి

అంబర్‌పేట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించాలని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు జి.ఆనంద్‌గౌడ్‌ అన్నారు. మంగళవారం అంబర్‌పేట డివిజన్‌ అధ్యక్షుడు టి.నరేష్‌గౌడ్‌ ఆధ్వర్యంలో ప్రేమ్‌నగర్‌లోని హైమావతి ఉన్నత పాఠశాలలో వందేమాతరం గేయం ప్రాముఖ్యతపై కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వందేమాతరం గేయం స్వాతంత్ర్య పోరాటంలో ప్రజల్లో దేశభక్తి భావనను పెంపొందించిందన్నారు. విద్యార్థులతో వందేమాతరం గేయాన్ని విద్యార్థులతో కలిసి పాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ ఆవుల నిరంజన్‌, బీజేపీ నాయకులు దాసోజు నాగభూషణంచారి, మైలారం రాజు, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



సుధాదేవికి నివాళులర్పిస్తున్న బండారు దత్తాత్రేయ

సాహిత్య రంగంలో
విశిష్ట సేవలందించిన వ్యక్తి సుధాదేవి

నల్లకుంట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): తెలుగు సాహిత్యరంగంలో విశిష్టమైన సేవలందించిన వ్యక్తి డాక్టర్‌ తెన్నేటి సుధాదేవి రామరాజు అని హరియాణ మాజీ గవర్నర్‌ బండారు దత్తాత్రేయ కొనియాడారు. ఇటీవల మృతి చెందిన సుధాదేవి సంతాప సభ మంగళవారం నల్లకుంటలో వారి నివాసంలో జరిగింది. దత్తాత్రేయ, ప్రముఖ సినీ గేయ రచయిత డాక్టర్‌ సుద్దాల అశోక్‌తేజ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుధాదేవి సామాజిక సమస్యలు, ఆడబిడ్డల విద్య, సాంస్కృతిక విలువల పరిరక్షణ వంటి అంశాలపై రాసిన రచనలు ప్రభావవంతంగా నిలిచాయన్నారు.



మాట్లాడుతున్న మధుసూదనాచారి

సన్మానాలతో ప్రోత్సాహం

చిక్కడపల్లి నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సన్మానాలు ప్రోత్సాహాన్నిస్తాయని ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి అన్నారు. సత్యసంగీత ఇంటర్నేషనల్‌ సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి త్యాగరాయగానసభలో భారతీయ సంప్రదాయ నృత్యాలు, ప్రతిభా పురస్కారాలు, తెలుగు సంగీత విభావరి కార్యక్రమం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఓంకార్‌రాజు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పలువురికి పురస్కారాలు అందజేశారు. కార్యక్రమంలో బీసీ కమిషన్‌ మాజీ చైర్మన్‌ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, శైలజ తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్‌ యాకర అమృతను సన్మానించిన సత్యానగర్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ సభ్యులు

సత్యానగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి

నల్లకుంట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సత్యానగర్‌లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్‌ యాకర అమృత హామీ ఇచ్చారు. సత్యానగర్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ నూతన అధ్యక్షుడు, సీనియర్‌ న్యాయవాది ఎన్‌.ఇ.మహేందర్‌ నేతృత్వంలో కార్యవర్గ సభ్యులు కార్పొరేటర్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. వెల్ఫేర్‌ అసోసియేషన్‌ కార్యవర్గ సభ్యులను ఆమె సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యానగర్‌లో సమస్యలను మహేందర్‌ కార్పొరేటర్‌ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో వెల్ఫేర్‌ అసోసియేషన్‌ ఉపాధ్యక్షుడు జి. రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కె.క్రాంతికుమార్‌, కోశాధికారి తాలుకా రవిరాజ్‌, కార్యనిర్వాహక కార్యదర్శి డి.శశిధర్‌, సంయుక్త కార్యదర్శి సి.రఘు తదితరులు పాల్గొన్నారు.

విశ్వం కుటుంబానికి అండగా ఉంటాం : లక్ష్మణ్‌

ముషీరాబాద్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర నాయకుడు ఆర్‌. విశ్వం కుటుంబానికి అండగా ఉంటామని ఎంపీ డాక్టర్‌ కె. లక్ష్మణ్‌ అన్నారు. ఇటీవల మృతిచెందిన ఆయన కుటుంబాన్ని లక్ష్మణ్‌ మంగళవారం పరామర్శించారు. అనంతరం బీజేపీ భోలక్‌పూర్‌ డివిజన్‌ మాజీ అధ్యక్షుగు రేగుల రవికుమార్‌ తల్లి ఇటీవల మృతి చెందడంతో వారి ఇంటికి వెళ్లి రవిని లక్ష్మణ్‌ పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు నందగిరి నర్సింహ, జమాల్‌పురి నందు, బిజ్జి కనకేష్‌ కుమార్‌, కృష్ణ, చంద్రమోహన్‌, భోలక్‌పూర్‌ డివిజన్‌ అధ్యక్షుడు రాజశేఖర్‌ ఉన్నారు.



మాట్లాడుతున్న వల్లభనేని ప్రసాద్‌

జీవో 46ను ఉపసంహరించుకోవాలి

రాంనగర్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికల నిర్వహణకు జారీ చేసిన జీవో 46ను ఉపసంహరించుకోవాలని డీఎస్‌డీ జాతీయ కన్వీనర్‌ వల్లభనేని ప్రసాద్‌, కో-కన్వీనర్‌ కె.వెంకటేష్‌గౌడ్‌ డిమాండ్‌ చేశారు. మంగళవారం బాగ్‌లింగంపల్లిలోని కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. 46 జీవోకు వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటాలకు సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో నాయకులు సాగర్‌, సత్యనారాయణ, చుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరస్వామి ఆలయ
హుండీ ఆదాయం రూ. 27.87 లక్షలు

చిక్కడపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): చిక్కడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయాన్ని మంగళవారం లెక్కించారు. 132 రోజుల ఆదాయం రూ. 27,87,735 వచ్చింది. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక వంశీయుడు జి. రాజేంద్రనాథ్‌ కుమారుడు జి. శ్రీనాథ్‌, ఈవో కె. రామాంజనేయులు, అర్చకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నల్ల లక్ష్మణ్‌

విద్యా హక్కు చట్టం అమలు చేయండి

రాంనగర్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలని బహుజన ప్రజాశక్తి (తెలంగాణ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల హక్కుల ఉద్యమ వేదిక) రాష్ట్ర కన్వీనర్‌ నల్ల లక్ష్మణ్‌ ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. మంగళవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో బహుజన ప్రజా శక్తి ఆధ్వర్యంలో విద్యా హక్కు చట్టం అమలు చేయాలని సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 79 సంవత్సరాలు అయినా విద్యాహక్కు చట్టం అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు విష్ణు, ప్రకాష్‌, దయానంద్‌, నర్సింగ్‌రావు, లక్ష్మణ్‌, శ్రావణ్‌, మత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

నాలుగు లేబర్‌ కోడ్‌లను రద్దు చేయాలి



మాట్లాడుతున్న పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్‌ లక్ష్మణ్‌ గడ్డం

నల్లకుంట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను హరించే నాలుగు లేబర్‌ కోడ్‌లను రద్దు చేయాలని పౌరహక్కుల సంఘం నేతలు డిమాండ్‌ చేశారు. మంగళవారం హైదర్‌గూడ ఎన్‌ఎస్‌ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పౌర హక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్‌ లక్ష్మణ్‌ గడ్డం, ప్రధాన కార్యదర్శి ఎన్‌.నారాయణరావు మాట్లాడారు. కొత్త చట్టాలతో కార్మికుల కుటుంబాలు రోడ్డు పడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల ఆరోగ్యం దెబ్బతినే విధంగా ఉన్నాయన్నారు. 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచడం అన్యాయమన్నారు. నెల 26న అఖిల భారత స్థాయిలో కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు పౌర హక్కుల సంఘం మద్దతు ఇస్తుందన్నారు. కార్యక్రమంలో పౌర హక్కుల సంఘం గ్రేటర్‌ హైదరాబాద్‌ సభ్యులు ఎం. బాలకృష్ణ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల కుటుంబాలు రోడ్డున పడతాయి

గోల్నాక, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కార్మికుల హక్కులను కాలరాచే నాలుగు లేబర్‌ కోడ్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి, అంబర్‌పేట నియోజకవర్గం ఇన్‌చార్జి నిరంజన్‌ పూలే డిమాండ్‌ చేశారు. మంగళవారం గోల్నాక డివిజన్‌ తిరుమలనగర్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్‌టీయు వీధి వ్యాపారుల సంక్షేమ సంఘం అంబర్‌పేట నియోజకవర్గం అధ్యక్షుడు నల్లగొండ నరేందర్‌, కేబుల్‌ నెట్‌వర్క్స్‌ వర్కర్స్‌ యూనియన్‌ అంబర్‌పేట నియోజకవర్గం అధ్యక్షుడు కందిమల్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కనుమరుగు చేయడానికే..

చిక్కడపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన నాలుగు లేబర్‌ కోడ్‌లు కార్మికుల హక్కులను కనుమరుగు చేయడానికేనని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి భిక్షపతి ఆరోపించారు. మంగళవారం కార్మిక కమిషనర్‌ కార్యాలయం వద్ద ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌ చేశారు.

'లేబర్‌ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయొద్దు'

బర్కత్‌పుర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్‌ కోడ్‌లను రాష్ట్రంలో అమలు చేయొద్దని టీయూడబ్ల్యూజే రౌండ్‌ టేబుల్‌ సమావేశం తీర్మానం చేసింది. లేబర్‌ కోడ్‌లు అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి విన్నవిస్తామని టీయూడబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.విరాహత్‌ అలీ, రాంనారాయణ వెల్లడించారు. మంగళవారం బషీర్‌బాగ్‌ ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే-ఐజేయూ సంయుక్తాధ్వర్యంలో కార్మిక వర్గం- 4 లేబర్‌ కోడ్‌లు అనే అంశంపై రౌండ్‌ టేబుల్‌ సమావేశం నిర్వహించారు. రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కార్పొరేట్‌ సంస్థల ప్రభావం మీడియాపై బలంగా ఉందన్నారు. లేబర్‌ కోడ్‌ల వల్ల కార్మికులతో పాటు ఉద్యోగులు పరోక్షంగా హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఐజేయూ మాజీ అధ్యక్షుడు దేవులపల్లి అమర్‌ మాట్లాడుతూ ఈ కోడ్‌లవల్ల కొత్త ప్రమాదం వచ్చే అవకాశం ఉందన్నారు. ఆలిండియా బ్యాంక్‌ ఎంప్లాయీస్‌ అసోసియేషన్‌ ప్రధాన కార్యదర్శి పి.వి.కృష్ణారావు మాట్లాడుతూ కార్మిక చట్టాన్ని నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్‌.డి.చంద్రశేఖర్‌ మాట్లాడుతూ లేబర్‌ కోడ్‌లపై సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్‌, బాల్‌రాజ్‌ మాట్లాడుతూ ఈనెల 26న జరిగే సమ్మెలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఐజేయూ జాతీయ కార్యదర్శి వై.నరేందర్‌రెడ్డి, టీయూసీఐ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సూర్య, ఎస్‌.ఎల్‌.పద్మ, ఏఐయూటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు భరత్‌, ఐఎఫ్‌టీయూ ప్రధాన కార్యదర్శి ఎం.శ్రీనివాస్‌ తదితరులు పాల్గొన్నారు.

'యువత మత్తు పదార్థాలకు బానిసలు కావద్దు'

కవాడిగూడ , నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): డ్రగ్స్‌, మత్తు పదార్థాలకు బానిసలు కావద్దని విశ్వహిందూ పరిషత్‌ బజరంగ్‌దళ్‌ మహంకాళి జిల్లా సహ సంయోజక్‌ వెదిరె రాంరెడ్డి యువతకు సూచించారు. మంగళవారం కవాడిగూడ ప్రభుత్వ పాఠశాలలో విశ్వహిందూ పరిషత్‌ బజరంగ్‌దళ్‌ మహంకాళి జిల్లా ఆధ్వర్యంలో నశాముక్త భారత్‌ కార్యక్రమాన్ని నిర్వహించారు. వెదిరె రాంరెడ్డి, గాంధీనగర్‌ ఎస్‌ఐ నర్సింహ, పాఠశాల ప్రిన్సిపాల్‌ మీనాకుమారి డ్రగ్స్‌, మత్తు పదార్థాలవల్ల కలిగే నష్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విశ్వహిందూ పరిషత్‌ బజరంగ్‌దళ్‌ మహంకాళి జిల్లా కార్యదర్శి అనంత్‌, ఉపాధ్యాయులు, విశ్వహిందూ పరిషత్‌, బజరంగ్‌దళ్‌ నాయకులు పాల్గొన్నారు.

సైబర్‌ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

ముషీరాబాద్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సైబర్‌ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ముషీరాబాద్‌ సీఐ రాంబాబు సూచించారు. మంగళవారం ముషీరాబాద్‌ పోలీస్‌స్టేషన్‌ ఆధ్వర్యంలో భోలక్‌పూర్‌లో అంజుమన్‌ బాలికల స్కూల్‌లో సైబర్‌ నేరాలపై అవగహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సీఐ మాట్లాడుతూ అపరిచిత కాల్స్‌కు జవాబు ఇవ్వొద్దని, మోసపూరిత యాప్‌లను ఓపెన్‌ చేయొద్దని సూచించారు. సైబర్‌ మోసాల బారిన పడితే 1930 నంబర్‌కు ఫోన్‌ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీఐ నదీంహుస్సేన్‌, ఎస్‌ఐలు పాల్గొన్నారు.

కవాడిగూడ: సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని గాంధీనగర్‌ ఎస్‌ఐ నర్సింహ విద్యార్థులకు సూచించారు. మంగళవారం కవాడిగూడ డివిజన్‌ ప్రభుత్వ పాఠశాలలో సైబర్‌ నేరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్‌ఐ మాట్లాడుతూ ఫోన్‌లలో వస్తున్న గుర్తుతెలియని మెసేజ్‌లను క్లిక్‌ చేయొద్దని, ఏపీకే ఫైల్స్‌ను ఓపెన్‌ చేయొద్దన్నారు.



ట్రాన్స్‌ఫార్మర్‌ వద్ద చెత్తాచెదారాన్ని తొలగిస్తున్న విద్యుత్‌ సిబ్బంది

విద్యుత్‌ సమస్యల పరిష్కారానికి 'బస్తీ బాట'

ముషీరాబాద్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): విద్యుత్‌ సమస్యల పరిష్కారానికి బస్తీ బాట కార్యక్రమం నిర్వహిస్తున్నామని అజామాబాద్‌ డివిజన్‌ ఏఈ సుధామా అన్నారు. బస్తీబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం రాంనగర్‌లో రాజ్‌ ఫంక్షన్‌ హాల్‌ పక్కనున్న ట్రాన్స్‌ఫార్మర్‌ చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ బస్తీల్లో విద్యుత్‌ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో విద్యుత్‌ సిబ్బంది పాల్గొన్నారు.



అభివాదం చేస్తున్న ఆరె కటిక అభివృద్ధి సంఘం నాయకులు

ఆరె కటికలకు ప్రత్యేక కార్పొరేషన్‌ ఏర్పాటు చేయండి

రాంనగర్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఆరె కటికలకు రూ. 500 కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్‌ ఏర్పాటు చేయాలని ఆరె కటిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జి.భూంపల్లి అశోక్‌కుమార్‌ డిమాండ్‌ చేశారు. మంగళవారం సుందరయ్యవిజ్ఞాన కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైన్స్‌ టెండర్లలో 30 శాతం రిజర్వేషన్‌ ఆరె కటికట కలకు కల్పించాలన్నారు. నాయకులు నాగేషు, వెంకటేశ్వర్‌, శ్రీనివాస్‌, దినేష్‌, సరస్వతిబాయి, నందీశ్వర్‌, జహంగీర్‌, విజయ్‌భాస్కర్‌, రాజు పాల్గొన్నారు.

'యాచకుడిపై దాడిచేసిన హిజ్రాల కోసం గాలిస్తున్నాం'

చిక్కడపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సిటీ సెంట్రల్‌ లైబ్రరీ వద్ద యాచకుడిపై సోమవారం దాడి చేసిన హిజ్రాల కోసం గాలిస్తున్నామని చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్‌ బి. రాజునాయక్‌ తెలిపారు. బాధితుడి తలపై మూడు కుట్లు పడ్డాయని, అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

'స్వదేశీ వస్తువులనే వినియోగించాలి'

బర్కత్‌పుర, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): స్వదేశీ వస్తువులనే వినియోగించాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్‌ ఎన్‌. గౌతమ్‌రావు పిలుపునిచ్చారు. స్వదేశీ వస్తువులపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. మంగళవారం బర్కత్‌పురలోని బీజేపీ నగర కార్యాలయంలో ఆత్మనిర్భర్‌ భారత్‌ వర్క్‌షాపు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ స్వదేశీ వస్తువులను వినియోగించడం ద్వారా భారతీయ ఉత్పత్తులకు ప్రాధాన్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శులు ఓ.శ్రీనివాస్‌రెడ్డి, బద్దం మహిపాల్‌రెడ్డి, సెంట్రల్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్‌, శ్యామ్‌రాజ్‌, రవీందర్‌గౌడ్‌, వెంకటస్వామి, ప్రసాద్‌ పాల్గొన్నారు.

ఆత్మనిర్భర్‌ భారత్‌ నగర కన్వీనర్‌గా సూర్యప్రకాష్‌సింగ్‌

ఆత్మనిర్భర్‌ భారత్‌ నగర కన్వీనర్‌గా ఏ.సూర్యప్రకాష్‌సింగ్‌ నియమితులయ్యారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్‌.రాంచందర్‌రావు నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కో-కన్వీనర్లుగా నర్సింగ్‌ ముదిరాజ్‌, భుజేందర్‌, గంగరాజు నియమితులయ్యారు.

ఇంట్లో బెల్ట్‌ షాపు

- అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఆటో డ్రైవర్‌ అరెస్ట్‌

కవాడిగూడ, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అక్రమంగా ఇంట్లో బెల్ట్‌ షాపు ఏర్పాటు చేసి మద్యం విక్రయిస్తున్న ఆటోడ్రైవర్‌ను దోమలగూడ పోలీసులు అరెస్ట్‌ చేశారు. అతడి వద్ద నుంచి రూ. 30 వేల విలువగల మద్యం బాటిల్స్‌ స్వాధీనం చేసుకున్నారు. న్యూబోయిగూడలో నివసిస్తున్న జెడ్‌ధన్‌ అజయ్‌ ఆటోడ్రైవర్‌. కొంతకాలంగా ఇంట్లో మద్యం విక్రయిస్తున్నాడు. సోమవారం రాత్రి 11 గంటల సమయంలో ఇందిరాపార్కు చౌరస్తాలో ఓ వైన్‌ షాపులో మద్యం కొనుగోలు చేశాడు. ఇంటికి వెళ్లేందుకు ఆటో కోసం ఎదురు చూస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని రూ. 30 వేల విలువగల మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఇద్దరు వ్యక్తుల ఘర్షణ.. యువకుడికి గాయం

చిక్కడపల్లి, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): ఇద్దరు వ్యక్తులు పరస్పరం దాడి చేసుకోవడంతో ఓ యువకుడి తలకు గాయమైంది. జవహర్‌నగర్‌ మెయిన్‌రోడ్డులో రెడ్డి అనే వ్యక్తి హోటల్‌ నిర్వహిస్తున్నాడు. అతడి కుమారుడు శ్రీనివాస్‌కు, అక్కడే కొబ్బరి బొండాల దుకాణం నిర్వహిస్తున్న భరత్‌కు గొడవ జరిగింది. శ్రీనివాస్‌ తలకు గాయమైంది. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పైపులైన్‌ పనులను అడ్డుకున్న మహిళలు

రాంనగర్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అచ్యుతరెడ్డి మార్గ్‌లో ముందుగా ప్రతిపాదించిన మార్గంలో కాకుండా వేరే మార్గంలో మంచినీటి పైప్‌లైన్‌ వేయడాన్ని స్థానికులు అడ్డుకున్నారు. అచ్యుతరెడ్డి మార్గ్‌లో రూ. 2 లక్షల వ్యయంతో నిర్మించే పైప్‌లైన్‌ పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ ఇటీవల ప్రారంభించారు. మంగళవారం అధికారులు కాంట్రాక్టర్‌తో పనులు ప్రారంభించారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం బ్రాహ్మణ, పీఎస్‌ఆర్‌, పెండ్యాల అపార్ట్‌మెంట్ల మార్గంలో కాకుండా మరో మార్గంలో పైప్‌లైన్‌ వేస్తున్నారని తెలుసుకున్న కాలనీ మహిళలు అడ్డుకున్నారు. దీంతో కాంట్రాక్టర్‌ పనులను నిలిపివేసి వెళ్లిపోయాడు.

విద్యార్థులకు నోట్‌బుక్స్‌ పంపిణీ

గోల్నాక, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): బీజేపీ గోల్నాక డివిజన్‌ మాజీ ప్రధాన కార్యదర్శి గండ్రత్‌ కనకయ్య వర్ధంతిని పార్టీ డివిజన్‌ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్‌ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ డివిజన్‌ అధ్యక్షుడు సూదగాని శ్రీధర్‌గౌడ్‌, సెంట్రల్‌ జిల్లా ప్రధానకార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్‌, ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్‌ దేవాలయంలో బీజేపీ నేతల పూజలు


గోల్నాక, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అయోధ్యలో రామమందిరంపై ప్రధాని మోదీ ధర్మ ధ్వజాన్ని ఎగురవేసిన సందర్భంగా మంగళవారం తిరుమలనగర్‌లో హనుమాన్‌ దేవాలయంలో బీజేపీ సీనియర్‌ నాయకుడు చింతల శ్రీనివాస్‌ ముదిరాజ్‌ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామమందిరం సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. పూజల్లో బీజేపీ సెంట్రల్‌ జిల్లా ప్రధానకార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్‌, కార్యాలయ కార్యదర్శి మూల రవీందర్‌గౌడ్‌, పార్టీ రాష్ట్ర కౌన్సిల్‌ సభ్యులు కేసరి నర్సింగ్‌రావుయాదవ్‌, డివిజన్‌ అధ్యక్షుడు సూదగాని శ్రీధర్‌గౌడ్‌ తదితరులు పాల్గొన్నారు.



అంబర్‌పేట మండల కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఇళ్ల కోసం ఎన్ని దరఖాస్తులు వచ్చాయో ప్రకటించండి

రాంనగర్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): అంబర్‌పేట నియోజకవర్గంలో ఎంతమంది ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నారో ప్రకటించాలి మాజీమంత్రి సి.కృష్ణాయాదవ్‌ డిమాండ్‌ చేశారు. మంగళవారం అంబర్‌పేట మండల కార్యాలయం వద్ద బీజేపీ బాగ్‌అంబర్‌పేట డివిజన్‌ అధ్యక్షుడు నాగరాజుచారి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న కృష్ణాయాదవ్‌ మాట్లాడుతూ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇళ్లు, డబుల్‌ బెడ్‌ రూమ్‌ ఇళ్లు ఎప్పటిలోగా కేటాయిస్తారో స్పష్టమైన ప్రకటన చేయాలన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్‌ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏడెల్లి అజయ్‌కుమార్‌, నాయకులు చుక్క జగన్‌, పి.గోవర్ధన్‌రెడ్డి, మల్లేష్‌, అచ్చిని రమేష్‌, కె. చంద్రశేఖర్‌, ఇ.ఎస్‌.ధనుంజయ, రఘునందన్‌ తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న సీఐ రాంబాబు, డీఐ నదీం హుస్సేన్‌ ఎస్‌ఆర్‌డీ ప్రతినిధి ఇందిరా భారతి తదితరులు

మహిళలపై హింసను నివారించాలి

ముషీరాబాద్‌, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించడంతోపాటు హింసను నివారించాలని ముషీరాబాద్‌ సీఐ రాంబాబు సూచించారు. మంగళవారం మహిళలపై హింస నిర్మూలనా దినం సందర్భంగా ఎస్‌ఆర్‌డీ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సీఐ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలపై జరుగుతున్న హింసను నివారించేందుకు ప్రతిజ్ఞ చేయించారు. సీఐ మాట్లాడుతూ మహిళలకు భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో డీఐ నదీం హుస్సేన్‌, అంజుమన్‌ తాజీరానే చిరం సొసైటీ అధ్యక్షుడు అక్తర్‌ అలీ, ప్రధాన కార్యదర్శి వాహేద్‌అలీ, ఎస్‌ఆర్‌డీ సంస్థ ప్రతినిధి ఇందిరాభారతి తదితరులు పాల్గొన్నారు.

సినిమా థియేటర్లలో
తినుబండారాల ధరలను నియంత్రించాలి

నల్లకుంట, నవంబరు 25 (ఆంధ్రజ్యోతి): సినిమా థియేటర్లలో తినుబండారాలు, పార్కింగ్‌ ధరలను నియంత్రించాలని ప్రోగ్రెసివ్‌ యూత్‌ లీగ్‌ (పీవైఎల్‌) రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. రవికుమార్‌ డిమాండ్‌ చేశారు. మంగళవారం విద్యానగర్‌లో పీవైఎల్‌ కార్యాలయంలో హైదరాబాద్‌ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆహ్లాదం కోసం సినిమాకు వెళ్తే పార్కింగ్‌, తినుబండారాల ధరలతో దోచుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో పీవైఎల్‌ గ్రేటర్‌ హైదరాబాద్‌ అధ్యక్ష, కార్యదర్శులు బి.ఎస్‌.కృష్ణ, కొల్లూర్‌ భీమేష్‌, ఉపాధ్యక్షుడు బంగారు శ్రీనివాస్‌; కోశాధికారి ప్రకాష్‌, నాయకులు తదితరులు పాల్గొన్నారు.